తెలుగు డైలీ డిజిటల్
# సిరి
...People Voice | www.siridaily.com
గురువారం, జనవరి 16, 2025 | సంపుటి-1 సంచిక-35 పేజీలు - 08
The Largest Readers Local Digital

## సంగారెడ్డిలో ఘనంగా సంక్రాంతి


- సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేడుకలు
- పాల్గొన్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్
- పంతంగులు ఎగరవేసిన ఉత్సాహం నింపిన చింత
- రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్
- రేవంత్ రెడ్డిది దగా సర్కార్
- సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్

వివరాలు 8లో



## గుంట భూమి ఉన్నా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలి

**గుంట భూమి ఉన్న రైతులను రైతు కూలీలుగా గుర్తించాలి**



8

- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ఎవరు చేస్తారు ?
- గ్రామసభలు ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయాలి
- గత ప్రభుత్వ హయాంలో మంజూరై పూర్తికాని ఇళ్ళకు కూడా నిధులు ఇవ్వాలి
- జిల్లా ఇన్ చార్జి మంత్రికి వివరించిన హరీష్‌రావు
- గూగుల్ మీట్ సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్‌రావు



## సంక్రాంతి సంబురం

- అలరించిన రంగవల్లులు... పోటీపడ్డ గాలిపటాలు
- ఘుమఘుమలాడిన పిండి వంటలు
- ఉమ్మడి మెదక్ జిల్లాలో ఘనంగా వేడుకలు



గొబ్బెమ్మలు.. రంగవల్లులు.. పిండి వంటలు.. గాలిపటాల మిళితమే సంక్రాంతి పండుగ. అలాంటి సంక్రాంతి పండుగ సంబరాలు ఉమ్మడి మెదక్ జిల్లాలో ఘనంగా జరిగాయి. మూడు రోజులపాటు జరిగే ఈ వేడుకల్లో చిన్నా పెద్ద తేడా లేకుండా ఆనందంగా పాలుపంచుకున్నారు. పాత దానికి స్వస్తి పలికి నూతనత్వానికి స్వాగతం పలుకుతూ ఆనందంగా వేడుకలు జరుపుకున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలువురు ప్రజాప్రతినిధులు గాలిపటాలను ఎగురవేస్తూ యువతను ఉత్సాహపరిచారు.

## పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలి

- అధికారులందరూ అంకితభావంతో పనిచేయాలి
- ఈనెల 16 నుంచి 20 వరకు క్షేత్రస్థాయి సర్వే
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




2

## సంక్షేమ ఫలాలు అర్హులందరికీ అందాలి

7

- ఈనెల 26 నుంచి కొత్త పథకాలకు శ్రీకారం
- అధికారులు కార్యాచరణ వెంటనే ప్రారంభించాలి
- నిబద్ధతతో పనిచేసి లక్ష్యాలను నెరవేర్చాలి
- ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖ
- ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కలెక్టర్లతో గూగుల్ మీట్ సమావేశం

రాష్ట్ర ప్రభుత్వం ఈనెల **26** నుంచి ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా అందించాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ మంత్రి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి కొండ సురేఖ తెలిపారు. బుధవారం ఢిల్లీ నుంచి గూగుల్ మీట్ ద్వారా సన్నాహక సమావేశాన్ని నిర్వహించి ఉమ్మడి జిల్లాలోని కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. నూతన పథకాలను నిబద్ధతతో అమలు చేసి, ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని సూచించారు.

మెదక్ / సంగారెడ్డి / సిద్దిపేట, (సిరిన్యూస్)






# పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలి

- అధికారులందరూ అంకితభావంతో పనిచేయాలి
- ఈనెల 16 నుంచి 20 వరకు క్షేత్రస్థాయి సర్వే
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్, జనవరి 15(సిరిన్యూస్)** అర్హులైన లబ్దిదారులందరికి ప్రభుత్వ పథకాలు అందాలని, ఇందుకు అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, మెదక్ ఆర్డిఓ రమాదేవి, తూప్రాన్ ఆర్డీవో జై చంద్ర రెడ్డి, డిపిఓ యాదయ్య, జిల్లా వ్యవసాయ అధికారి వినయ్, హౌసింగ్ పీడీ మాణిక్యంతో కలిసి జిల్లాలోని ఆర్డీఓలు, ఎస్డీసీలు, తహసీల్దార్ లు, ఎంపిడిఓలు, ఎంపీఓలు, ఏంఏఓలు, మండల ప్రత్యేక అధికారులు, ఇతర సంబంధిత అధికారులతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26న అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు పథకాల విధివిధానాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించి, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలపై కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాల అమలును జనవరి 26న ప్రారంభించనున్న నేపథ్యంలో జిల్లా, మండల స్థాయి అధికారులందరూ నిబద్ధతతో పనిచేయాలని పేర్కొన్నారు. గ్రామ సభలను పక్కాగా నిర్వహించాలని, ఈ నెల 16 నుంచి 20 వరకు చేపట్టే క్షేత్రస్థాయి సర్వేలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా పూర్తిచేయాలని, అలాగే 16 నుంచి 20 వరకు లబిదారుల ముసాయిదా జాబితా తయారీలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని, 21 నుంచి 24 వరకు నిర్వహించే గ్రామ సభలు పక్కాగా జరిగే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని, 21 నుంచి 25 వరకు డేటా ఎంట్రీ లో తప్పులు దొర్లకుండా చూడాలని, ఫ్లెక్సీ లు, మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని, అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డులో ప్రచురించాలని, గ్రామ సభల్లో వచ్చే ఫిర్యాదులపై రిజిస్టర్ లను, కంట్రోల్ రూం లను ఏర్పాటు చేసి, అర్జీలను స్వీకరించాలని, ఈ సర్వే, గ్రామ సభల పట్ల ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని, విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. అదే విధంగా గ్రామ సభల నిర్వహణకు యాక్షన్ ప్లాన్ ను తయారు చేయాలని, గ్రామ సభలకు ఆర్ఐ, ఏఈఓ, పంచాయతీ కార్యదర్శి బృందంగా ఏర్పడాలని, వార్డు సభలకు వార్డు అధికారి, డిప్యూటీ తహసీల్దార్, ఏఈ బృందంగా ఉండాలని, 4 (లేదా) 5 గ్రామాలకు కలిపి క్లస్టర్ వారీగా ఎంపిడిఓ, తహసీల్దార్, సూపరింటెండెంట్ సమన్వయ బృందంగా నియమించాలని సూచించారు. ఈ మొత్తం సంక్షేమ పథకాల ప్రక్రియలు మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ ప్రక్రియకు సరిపడా కంప్యూటర్ లను ఏర్పాటు చేయాలని, డేటా ఎంట్రీ ఆపరేటర్ లను అందుబాటులోకి తీసుకోవాలని, ప్రతి క్లస్టర్ వారీగా ఒక సిస్టమ్ ఉండాలన్నారు. అలాగే ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రతులను, గ్రామ సభల తీర్మాన ప్రతులను సురక్షితంగా, ఎంతో జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు.



## అయ్యప్ప స్వామి ఏనుగు అంబారిపై స్వర్ణాభరణాల ఊరేగింపు

**సంగారెడ్డి టౌన్, జనవరి 15 ( సిరి న్యూస్ )** మకర సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా కేంద్రంలో శ్రీమణికంఠ అయ్యప్ప ఉత్సవ కమిటీ అధ్యక్షులు సాహితీ రాము గురుస్వామి ఆధ్వర్యంలో ఏనుగు అంబారిపై అయ్యప్పస్వామి స్వర్ణాభరణాలు ఊరేగింపు మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సంజీవనగర్ హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపును జ్యోతిర్వాస్తు విద్యాపీఠం డాక్టర్ మహేశ్వరశర్మ సిద్ధాంతి ప్రారంభించారు. పాతబస్టాండ్ శ్రీ నవరత్నాలయ దేవస్థానం వరకు కేరళ వాయిద్యాలు, మహిళల కోలాటం, అయ్యప్ప స్వాముల ఆటపాటలతో వైభవంగా జరిగిన ఊరేగింపు మహోత్సవంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, ఉత్సవ కమిటీ అధ్యక్షులు జయప్రకాశ్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, కోశాధికారి విశ్వనాథరావు, శ్రీశైలం గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు మాణిక్య రెడ్డి, నరేష్ కుమార్ గురుస్వాములు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.



మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిసినట్లు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొంపల్లి పద్మ తెలిపారు. హైదరాబాదులోని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు నివాసంలో కలిసి పుష్పగుచ్చం అందజేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే హరీష్ రావు ఎక్కడున్నా సిద్దిపేట నియోజకవర్గ కుటుంబ సభ్యుల పైన ఎప్పుడు హరీష్ రావుకు ప్రేమ ఉంటున్నట్లు తెలియజేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో సిద్దిపేట నియోజకవర్గాన్ని దేశంలోనే అగ్రగామిగా అభివృద్ధిలో నిలిపినట్లు తెలియజేశారు. సిద్దిపేట నియోజకవర్గం అంటేనే దేశంలోని మంచి పేరు ప్రతిష్టలు ఉన్నట్లు తెలియచేసారు. సిద్దిపేట నియోజకవర్గం అప్పటి రోజుల్లో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినందుకు మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపినట్లు తెలియజేశారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

సిద్దిపేట, (సిరిన్యూస్)

# అత్యాచారం చేసిన నిందితుల అరెస్టు

### రామంతాపూర్ ఘటనలో ముగ్గురు రిమాండ్

**చేగుంట, జనవరి 15(సిరిన్యూస్)** మహిళపై అత్యాచారానికి పాల్పడిన నిందితులను చేగుంట పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మాసాయిపేట మండలం రామంతాపూర్ గ్రామంలో ఇటీవల ఓ మతిసిమితం లేని మహిలపై ముగ్గురు వ్యక్తులు అత్యాచారానికి పాల్పడిన ఘటన సీసీటీవి పుటేజీలో వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఈ విషయంలో రామాయంపేట సి.ఐ వెంకట రాజాగౌడ్ దర్యాప్తు చేపట్టగా తూప్రాన్‌కు చెందిన సయ్యద్ అఫ్రోజ్, చేగుంటలో వాహన హెల్పర్‌గా పనిచేస్తున్న బీహార్ రాష్ట్రానికి చెందిన సోహెల్, చేగుంట నివాసి గౌరీ బస్వరాజ్‌లను నిందితులుగా గుర్తించ అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరిని బుధవారం కోర్టు రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కేసును త్వరగా చేధించినందుకు చేగుంట ఎస్.ఐ శ్రీచైతన్యకుమార్‌రెడ్డిని, సిబ్బందిని సీఐ అభినందించారు.



# టీటీడీ కల్యాణ మండపంలో సామూహిక నోములు



- **పంచ కళ్యాణాలు, బృందావనం, గాజుల బండి నోములు**
- **అంబరాన్నంటిన సంక్రాంతి సంబురాలు**

**పెద్దశంకరంపేట, జనవరి 15(సిరి న్యూస్):** పెద్దశంకరంపేట పట్టణంలో మకర సంక్రమణ మహోత్సవాన్ని పురస్కరించుకొని సంక్రాంతి పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పెద్దశంకరంపేట లోని టీటీడీ కల్యాణ మండపంలో ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా టీటీడీ కల్యాణ మండపంలో ఆర్యవైశ్య మహిళలు పంచ కళ్యణాలు, బృందావనం, గాజుల బండి నోముల కార్యక్రమం సామూహికంగా నిర్వహించారు. మహిళలు సీతారాములు, శివ పార్వతులు, రుక్మిణీ కృష్ణుడు, గణేస్, సిద్ధి, లక్ష్మి నారాయణ విగ్రహాలకు వేద బ్రాహ్మణ పండితుల మంత్రోశ్యరణలతో సామూహికంగా కళ్యణాలు నిర్వహించి, నోములు నోముకున్నారు. బెల్లం ముద్దలు, శనగపప్పు పాలటుకులు, రవ్వ, బస్మం, పెరుగు అటుకులు, కొబ్బరి పొడి, బెల్లం పొడి, తదితర వస్తువులతో సామూహికంగా నోములు నోముకొని ముత్తయిదులకు నోములు ఇచ్చి పుచ్చుకున్నారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకొని అన్ని గ్రామాల్లో మహిళలు ఇళ్ల వాకిళ్లలో అందంగా అలంకరించి పలు రకాల రంగులతో ముగ్గులు వేసుకున్నారు. గొబ్బెమ్మలు, చెరకు గడలు, రేపల్లును వాకిళ్లలో ఉంచి పసుపు, కుంకుమతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులు కేరింతలు కొడుతూ గాలి పటాలు ఎగిరవేశారు. గృహలలో చిన్నారులకు బోడపల్లు పోసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కె.లక్ష్మి, మహిళా ఆర్య వైశ్య సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాగం అర్చన, చకిలం విశాల, తదితరు లున్నారు.





# గోమారంలో కాముని గోనయ్య వర్ధంతి

**పాల్గొన్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసినీరెడ్డి**



**శివంపేట, జనవరి 15( సిరి న్యూస్ ):** శివంపేట మండలం గోమారం గ్రామంలో జాతీయ మత్స్యకారుల సమాఖ్య రాష్ట్ర మాజీ అధ్యక్షులు దివంగత స్వర్గీయ కాముని గోనయ్య తృతీయ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించారు. గోనయ్య పెద్ద కుమారుడు, గోమారం తాజా మాజీ ఉప సర్పంచ్ కాముని శ్రీనివాస్ ఆయన కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ అధ్యక్షురాలు చిలుముల సుహాసిని రెడ్డి పాల్గొని మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డితో గల అనుబంధం, గోనయ్య చేసిన సేవలు కొనియాడారు. చిలప్‌చేడ్ మాజీ జడ్పీటీసీ చిలుముల శేష సాయిరెడ్డి, నర్సాపూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పెద్దపట్లోరి మాధవరెడ్డి మాట్లాడుతూ జీడిమెట్ల డిపో బస్సుల కోసం, మనోహరాబాద్ రైల్వే స్టేషన్ లో ఎక్స్‌ప్రెస్ రైలు నిలుపుట కొరకు చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నర్సింహారెడ్డి మాజీ వార్డ్ సభ్యులు వేణుగోపాల్ రెడ్డి, కుమ్మరి ఆంజనేయులు కుంటి శ్రీనివాస్, గంగిరెడ్డి వీరారెడ్డి ఆరెకటికె సంగం రాష్ట్ర అధ్యక్షులు గోగికర్ సుధాకర్ శివంపేట మండల సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త,గౌరీశంకర్, దావుద్,బాలకృష్ణ, అనిల్, హైదరాబాద్ షైక్పేట్ గంగపుత్ర సంగం అధ్యక్షులు భూతం సత్యనారాయణ. గోమారం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# తెలుగు సంస్కృతికి నిదర్శనం సంక్రాంతి

**ప్రముఖ సంఘ సేవకుడు అయిత పరంజ్యోతి**

**చేగుంట, జనవరి 15(సిరిన్యూస్):** సంక్రాంతి ముగ్గులు, గాలి పటాలు మన సంస్కృతిని తెలియజేస్తాయని చేగుంట సంఘ సేవకుడు అయిత పరంజ్యోతి అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఆయన మాట్లాడారు. సంక్రాంతి పండుగ మూడు రోజుల పండుగని, మన సంస్కృతి సాంప్రదాయాలను పిండి వంటల రూపంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం పట్టణంలో ఉన్న చిన్న పిల్లలకు గాలిపటలు, చాక్లెట్లు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, అయిత రఘురాములు, స్టాలిన్ నర్సిములు, కొండి శ్రీనివాస్, తోడుపునూరి మహేష్, కార్తీక్, కర్రే తిరుపతి,పిల్లలు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి
# పరంజ్యోతి ఆర్థిక సాయం

**చేగుంట, జనవరి 15(సిరిన్యూస్):** చేగుంట పట్టణ కేంద్రానికి చెందిన కీర్తిశేషులు డ్రైవర్ గురువేశం కూతురు రాజమణి ప్రమాదవశాత్తు మరణించిన విషయం తెలుసుకొని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రముఖ సంఘ సేవకులు, వాసవి క్లబ్ జోన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అయిత పరంజ్యోతి వారి కుటుంబానికి పరామర్శించి 5000 ఆర్థిక సహాయం అందజేశారు . ఈ కార్యక్రమంలో మ్యాకల రవికుమార్, ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షులు చింతల సిద్దిరాములు, నాయకులు మ్యాకల శ్రీనివాస్, మ్యాకల నాగులు, తలకొక్కుల అశోక్, తుమ్మల వెంకటేష్, చిన్న డిష్ రాజు, బిక్షపతి, తిరుప తి, వెంక టేష్, సాలిపేట పోషాద్రి,భూములు సాయిలు తదితరులు ఉన్నా





## చాకలి మోహన్ బాబు కుటుంబానికి
# మహేశ్ గుప్తా ఆర్థిక సాయం

**శివంపేట్, జనవరి 15 (సిరి న్యూస్ ):** శివంపేట్ మండల పోతులబోగుడ గ్రామంలో మృతి చెందిన చాకలి మోహన్ బాబు కుటుంబాన్ని పరామర్శించి, ఆయన కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా అందించారు. పత్రాల ప్రశాంత్ గౌడ్ ,పెంటాగౌడ్ ,నాగరాజు గౌడ్ ,నర్సింలు ,శ్రీకాంత్ గౌడ్,చాకలి రవి పాల్గొన్నారు

## కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**నారాయణఖేడ్, జనవరి 15 (సిరి న్యూస్):** నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి గృహంలో బుధవారం నాడు తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ కులస్తుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. కల్లుగీత కార్మికుల ఉపాధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక కార్యక్ర మాలను చేపట్టిందన్నారు. గౌడ కులస్తుల అందరికీ ఆయన అండగా ఉంటానని అన్నారు.అనంతరం సంఘం నాయకులు ఆయనకు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బిసి సంఘం రాష్ట్ర కార్యదర్శి విగ్రాం రాజన్ గౌడ్,మాజీ వైస్ ఎంపిపి మానిక్ గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంజా గౌడ్,గౌడ సంఘం నాయకులు అశోక్ గౌడ్, రాంచెందర్ గౌడ్, విఠల్ దాస్ గౌడ్, శంకర్ గౌడ్,సంఘం ఖేడ్ డివిజన్ గౌరవ అధ్యక్షులు నరసింహా గౌడ్,అధ్యక్షులు భూమా గౌడ్,మనూర్ మండల బాధ్యులు శ్రీనివాస్ గౌడ్,రాంచెందర్ గౌడ్,డా.బాలా గౌడ్,లక్ష్మా గౌడ్,ప్రభాకర్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## గుమ్మడిదల ముదిరాజ్ సంఘం
# క్యాలెండర్ ఆవిష్కరణ

**గుమ్మడిదల, జనవరి 15(సిరిన్యూస్):** మండల కేంద్రమైన గుమ్మడిదలలోని ముదిరాజ్ సంఘం 2025 సంవత్సరం సంబంధించిన క్యాలెండర్ ఆవిష్కరించారు. ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జిన్న నాగయ్య ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘం మండల కమిటీ అధ్యక్షులు గారాల మల్లేష్ ముదిరాజ్ నూతన క్యాలెండర్ ను ముదిరాజ్ సంఘం భవనంలో ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అధిక సంఖ్యలో ముదిరాజ్ కులస్తులు ఉన్నారని అందరూ ఐక్యంగా ఉండి సంఘం బలోపే తానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గోపాల్, మాజీ అధ్యక్షులు భద్రయ్య, మల్లేశ, నర్సింలు, ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి రాకేష్ కుమార్, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, కోశాధికారి విట్టల్, ప్రచార కార్యదర్శి శంకర్, సలహాదారులు ధనంజయ్, మంద పవన్ కుమార్, బండాల శంకర్, బిక్షపతి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు





# రోడ్డంతా మురికిమయం..!

## చోద్యం చూస్తున్న పంచాయతీ అధికారులు

**గుమ్మడిదల, జనవరి 15 (సిరి న్యూస్):** మండల కేంద్రమైన గుమ్మడ లలోని బుడగ జంగాల ఇంటి పరిసర ప్రాంతాలలో గల మినీ వాటర్ ట్యాంక్ వద్ద రోడ్డు మురికి కూపంగా మారింది. దాదాపు నెల రోజులవుతున్నా గ్రామపం చాయతీ అధికారులు పట్టించుకున్న దాఖలాలు మాత్రం లేవు. ఎవరైనా చనిపోతే శవయాత్రను తీసుకొని వైకుంఠ ధామానికి పోవాలంటే ఈ రోడ్డు వెంబడి వెళ్లాలి రోడ్డుపై నీరు పాడడం వలన శవయాత్ర సైతం ఇబ్బందులు ఎదురవు తున్నాయి. ఈ విషయమై స్థానికులు గ్రామపంచాయతీ అధికారులకు సమాచారం అందించినా ఇప్పటి వరకు అధికారులు కన్నెత్తి చూడక పోవడం గమనార్హం.

## మాజీ సర్పంచ్‌కు ఎమ్మెల్యే పరామర్శ

**నారాయణఖేడ్, జనవరి 15(సిరి న్యూస్):** మనుర్ మండల పరిధిలోని తుమ్నూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బ్రహ్మానందరెడ్డి అనరోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి బుధవారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని సమీ క్షించారు. ఈ కార్యక్రమంలో శివ రాథోడ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



## భగలాముఖీ శక్తిపీఠంలో యజ్ఞశాల నిర్మాణానికి భూమి పూజ

**శివంపేట, జనవరి 15 (సిరి న్యూస్ ):** మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం శివంపేట గ్రామంలో శ్రీ భగలాముఖీ శక్తిపీఠంలో గురువు శాస్త్రుల లక్ష్మీవేంకటే శ్వరశర్మ దంపతులు అమ్మవారి అనుగ్రహ ఆశీస్సులతో శృంగేరీ ఉభయ జగద్గురువుల అనుగ్రహ ఆశీస్సులతో తమ సొంత నిధులు 30 లక్షల రూపాయలతో యజ్ఞశాల నిర్మించుటకు సంకల్పించి శిలాన్యాసము చేయడం జరిగింది. బుధవారం దేవాలయం వద్ద సిసి రోడ్డు నిర్మించుటకు ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో శివంపేట గ్రామ పురోహితులు శాస్త్రుల పురుషోత్తమ శర్మ, ముసునూరి రమ్య అయ్యప్ప దంపతులు, స్థలదాత పబ్బా రమేశ్ గుప్త, తాజా మాజీ జెడ్పిటిసి పబ్బా మహేశ్ గుప్త, తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడకంచి సుదర్శన్ గౌడ్ , శక్తిపీఠం కార్యనిర్వాహకులు, శ్రీసూర్య కుమార్ గౌడ్ ,శిల్పిశ్రీవాణీ బాలసు బ్రహ్మణ్యం, తాజా మాజీ ఉపసర్పంచ్ పద్మ వెంకటేష్, వార్డు సభ్యులు వంజరి కొండల్, కొవ్వూరి వెంకటేష్, బాసంపల్లి





పోచ గౌడ్, పంబాల సంతోష్, మరియు గ్రామస్తులు బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్, హరి శంకర్ గౌడ్, దొడ్ల అశోక్, పంబాల విట్టల్, వంజరి శ్రావణ్, పాల్గొన్నారు

# కోలి సమాజాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దాలి

## యాదగిరిని సత్కరించిన ఎమ్మెల్సీయాదవరెడ్డి



**గజ్వేల్ జనవరి 15 సిరి న్యూస్:** అఖిల భారతీయ కోలి సమాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా హైకోర్టు న్యాయవాది, నాచగిరి ఆలయ పాల కమండలి పూర్వ అధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బుదవారం ఆయనను గజ్వేల్ లోని తన కార్యాలయంలో సత్కరించి మాట్లాడారు. కోలీ సమాజ్ జాతీయ కార్యవర్గంలో యాదగిరికి అవకాశం కల్పించడం ఆయనకు ఉన్న చిత్తశుద్ధి, నిబద్ధత, అంకిత భావానికి నిదర్శనమని కొనియాడారు. హైకోర్టు న్యాయవాదిగా, నాచగిరి ఆలయ కమిటీ చైర్మన్ గా, బిఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ సభ్యునిగా పనిచేసిన యాదగిరి ముదిరాజ్ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. జాతీయ స్థాయిలో అట్టడుగున నిలిచిన తన సమాజ అభివృద్ధికి విస్తృత సేవలు అందిస్తూ జాతీయ అధ్యక్షులు వీరేంద్ర కశ్యప్ కు అండగా నిలిచి రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా కోలి సమాజాన్ని తీర్చిదిద్దాలని వివరించారు




# ఎంపీకి నాయకుల సంక్రాంతి శుభాకాంక్షలు

**మనోహరాబాద్, జనవరి 15(సిరిన్యూస్):** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ను హైదరాబాదులో రాష్ట్ర బిజెపి నాయకుడు, కాళ్ళ కల్ తాజా మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్, సీనియర్ నాయకుడు పురం మహేష్ ముదిరాజులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీ ని కలిసిన వారిలో మనోహరాబాద్ మాజీ సర్పంచ్ ఐలయ్య , బీజేవైఎం నాయకులు కుమ్మరి నాగరాజు, నేతికుంట శివరాం తదితరులు ఉన్నారు.




# శబరిమలైకి బయలుదేరిన అయ్యప్ప స్వాములు

**వెల్దుర్తి, జనవరి 15(సిరి న్యూస్):** వెల్దుర్తి మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలకు చెందిన పలువురు అయ్యప్ప స్వాములు బుధవారం శబరిమలైకు బయలుదేరారు. 41 రోజు దీక్ష అనంతరం మండల పరిధిలోని బస్వాపూర్ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో ఇరుముడి కార్యక్రమంను గురుస్వాముల ఆధ్వర్యంలో నిర్వహించారు.అయ్యప్ప స్వామి నామ స్మరణతో ఆ ప్రాంతం మార్మోగింది. శబరికి బయలుదేరిన అయ్యప్ప స్వాములకు భక్తులు కానుకలు ఇచ్చారు. అనంతరం ప్రత్యేక వాహనంలో అయ్యప్ప స్వాములు శబరిమలైకి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు, స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**కొల్చారం, జనవరి 15(సిరిన్యూస్):** కొల్చారం మండల పరిధిలోని పలు గ్రామాలలో ఈనెల 17న నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీతో పాటు రంగంపేటలో నిర్వహించిన ఆర్పీఎల్ సీజన్ 4 బహుమతుల ప్రధానం చేయనున్నారు. ఈ కార్యక్రమాలకు నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసినీరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, రాష్ట్ర నాయకులు రవీందర్‌రెడ్డి పాల్గొననున్నట్లు మండల పార్టీ నాయకులు తెలిపారు.



# బీజేపీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## మండల అధ్యక్షుడు బక్క వెంకటేశ్ గౌడ్

**మనోహరాబాద్. జనవరి 15(సిరి న్యూస్):** మనోహరాబాద్ మండలంలో బిజెపి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు బక్క వెంకటేష్ గౌడ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆయన అధ్యక్షతన బుధవారం మండలంలోని కూచారం గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో కార్యకర్తల సమావేశం నిర్వహించి పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్తను సమాయత్వం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. ప్రతి సమావేశానికి ప్రతి కార్యకర్త తమ వంతు కృషిగా ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం ఉపాధ్యక్షులు, కాలకల్ తాజా మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ముదిరాజ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు నరేందర్ చారి , మనోహరాబాద్ మాజీ సర్పంచ్ ఐలయ్య , సీనియర్ నాయకులు, పురం మహేష్ ముదిరాజ్, ప్రభాకర్ గౌడ్ , నర్సింలు ముదిరాజ్, ఆంజనేయులు,వేణుగోపాల్ రెడ్డి,సత్యనారాయణ, కొత్తూరు మల్లేష్, ఎర్రోళ్ల కృష్ణ,భూపాల్ రెడ్డి, బీజేవైఎం నాయకులు కుమ్మరి నాగరాజు, విజయ్ ముదిరాజ్, ప్రణయ్, కిరణ్,శివరాం, సురేష్. శేఖర్ గౌడ్, పరశురాం ముదిరాజ్ ,ఆనంద్, బూత్ అధ్యక్షులు నారం రాజు, బాలకృష్ణ, రాజు, గిరీష్ తదితరులు పాల్గొన్నారు

# మనూర్‌లో వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

**నారాయణఖేడ్, జనవరి 15 (సిరి న్యూస్):** నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలోని మనుర్ మండల కేంద్రంలో బుధవారం దోసపల్లి గ్రామ నాయకులు దత్తు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్ ను డిసిసి ప్రధాన కార్యదర్శి. పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ కుమార్ షేట్కర్ ప్రారంభించారు. అనంతరం టాస్ వేసి ఆటను ప్రారంభించారు. కొద్దిసేపు వాలీబాల్ ఆడి యూత్ ను సంతోషపరిచారు. ఈ కార్యక్రమంలో దిగంభర్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, మాజీ సర్పంచులు, దిగంభర్‌రావు పాటిల్, సిద్ధారెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకాష్ రావు పాటిల్, మనూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్ పాటిల్, దత్తు రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ఈశ్వరప్ప, సాయి, అంజి పాల్గొన్నారు.





# ఘనంగా బట్టి జగపతి జన్మదిన వేడుకలు

**మెదక్ రూరల్, జనవరి 15(సిరిన్యూస్):** మెదక్ పట్టణం గాంధీ నగర్ లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి పుట్టిన రోజు వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలలో గెలిచిన వారికి బహమతులు అందజేశారు. కార్యక్రమంలో సంగ నాగేందర్ బట్టి జగపతిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి అధ్యక్షులు మల్లేషం, కార్యదర్శి వడ్ల శ్రీనివాస్, మహిళ అధ్యక్షులు గజం రేణుక, ఉపాధ్యక్షురాలు రెబ్బ రాణి, చింతల బాలమణి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీ విజేతలకు బహుమతి ప్రదానం



**ఐడీఏ బొల్లారం, జనవరి 15 (సిరి న్యూస్):** బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వైఎస్ఆర్ కాలనీలోని శ్రీ వరసిద్ధి వినాయక కమిటీ ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలకు ముఖ్య అతిథిగా జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం విజేతలకు బహుమతులను ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో శ్రీ వరసిద్ధి వినాయక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వ్యవసాయ భూముల్లో వ్యర్థాల పారబోత



**జిన్నారం, జనవరి 15 (సిరి న్యూస్) :** వ్యవసాయ భూముల్లో కంపెనీలకు చెందిన వ్యర్థ రసాయనాలను పారబోస్తున్నారు. జిన్నారం మండలం గడపోతారం గ్రామ పంచాయతీ పరిధిలోని కిష్టయ్యపల్లి గ్రామ శివారులో వ్యవసాయ భూములలో వ్యర్థ రసాయనాలను పారబోయడంతో ఘాటైన వాసనలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కెమికల్ వ్యర్థాలు పారబోయడంతో చుట్టూ గడ్డి మొత్తం మాడిపోయింది. అసలు ఇక్కడ ఎవరు వ్యర్థాలను పోశారనేది తెలియడం లేదు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని రైతులు, గ్రామస్తులు కోరుతున్నారు.

## రాయల్ ప్రీమియం క్రికెట్ లీగ్ విజేత హామీగో హానర్స్



**చేగుంట, జనవరి 15(సిరిన్యూస్):** చేగుంట మండల పరిధిలోని వడియారం గ్రామంలో నిర్వహించిన రాయల్ ప్రీమియం లీగ్ సీజన్ టూ విన్నర్ గా వడియారం గ్రామానికి చెందిన టీమ్ హామీగో హానర్స్, రన్నర్ గా డైనమిక్ బుల్స్ గెలుపొందారు. వీరికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ ఆటల్లో గెలుపు, ఓటమి సహజమని , ఓడినవారు బాధపడకుండా గెలుపు కోసం ప్రయత్నం చేయాలని అన్నారు. గెలిచిన వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్గనైజింగ్ ఇంచార్జ్ దుబ్బాక కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు సయ్యద్ ఉస్సమొద్దీన్, జనరల్ సెక్రటరీ ముజామిల్, రామకృష్ణ గౌడ్, పల్లె క్రాంతి కుమార్, టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ఆర్థిక సాయం



**రామయంపేట, జనవరి 15 (సిరి న్యూస్):** మెదక్ జిల్లా రామాయంపేట మండలం రాయిలాపూర్ గ్రామంలో ఇటీవల ఆన్ లైన్ లో లోన్ డబ్బులు తీసుకొని అప్పుల పాలై హైదరాబాదులో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న చాకలి ప్రశాంత్ బాధిత కుటుంబానికి బుధవారం నాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు 5000/-వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ చాకలి ప్రశాంత్ బాధిత కుటుంబానికి తాము పార్టీ తరపున భార్య పిల్లలకు ఎల్లపుడు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతు కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలి

**డిబిఎఫ్ రాష్ట్రకార్యదర్శి దాసరి ఏగొండ స్వామి**



**గజ్వేల్ జనవరి 15 సిరి న్యూస్ :** గుంట భూమి ఉన్న రైతులను రైతు కూలీలుగా గుర్తించకపోవడం అన్యాయమని వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయాలని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా ఆయన గజ్వేల్ లో మాట్లాడుతూ ఎకరంలోపు భూమి ఉన్న రైతులు తెలంగాణలో 24.57 లక్షల మంది ఉన్నారని, ఎకరం లొపు 5 గుంటలు 10 గుంటల వారిని రైతులుగా పరిగణిస్తూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు అనర్హులుగా పరిగణిస్తే దాదాపు 24 లక్షల కుటుంబాలకు అన్యాయం జరుగే అవకాశమున్నది కాబట్టి ఎకరం లొపు రైతులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింపచేసి కోతలు లేకుండ రైతు కూలీలందరికీ 12వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధి హామీ లో కనీసం 20 పనిదినాలు ఉండాలనే నిబంధన వలన చాలా మంది నష్టపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. 60 సంవత్సరాలు నిండిన వారు ఉపాధి పనులకు వెళ్ళకూడదనే నిబంధన ఉన్నందున అటువంటి పెదలకు ఉపాధి పనికి వ్యవసాయ కూలీకి వెలుతారని, దినిని సరిచేసి పెదలకు అందేవిధంగా చేయలన్నారు. గ్రామ సభలు ఏర్పాటు చేసి నియోజకవర్గంలో అత్యంత పెదలకు ఇళ్ల ఎంపికను వర్తించే విధంగా ఎంపిక ప్రక్రియ కొనసాగించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చిన్న మల్లయ్య, నాగరాజు,రాజు,దేవయ్య తదితరులు పాల్గొన్నారు

## కాట్రియాలలో రేసింగ్ ఛాంపియన్ క్రీడాకారులకు ట్రోఫ్ అందజేత



**రామాయంపేట, జనవరి 15(సిరి న్యూస్):** మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియాల గ్రామంలో కేపీఎల్ సీజన్ 1 క్రికెట్ పోటీలు ముగిశాయి.సంక్రాంతి పండుగ సందర్భంగా మూడు రోజుల పాటు స్థానిక తాజా మాజీ ఉపసర్పంచ్ స్రవంతి రాజేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలలో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.నేడు నిర్వహించిన పలు ఫైనల్ పోటీలలో హోరా హోరీగా జరిగిన పోటీలలో అందులో రేసింగ్ ఛాంపియన్ సభ్యులు ఫైనల్లో గెలుపొందారు.వారికి నిర్వాహకులు ట్రోఫీ అందజేసి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ స్రవంతి రాజేందర్, గ్రామస్తులు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న బిజెపి నాయకులు

**గజ్వేల్ జనవరి 15 సిరి న్యూస్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ బీజేపీ సీనియర్ నాయకుడు నాగు ముదిరాజ్ తో పాటు బీజెపి నాయకులు తమిళనాడు వ్యక్తికి ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకుడు నాగు ముదిరాజ్ మాట్లాడుతూ తమిళనాడు కు చెందిన బీజేపీ క్రియాశీల కార్యకర్త బోరు బండి పై పనిచేస్తూ ఉన్న క్రమంలో బోర్ బండి పై నుంచి గజ్వేల్ బైపాస్ వద్ద రోడ్డుపై దింపి వదిలిపెట్టారని తను తమిళనాడు వెళ్లడానికి దారి ఖర్చుల కోసం గజ్వేల్ బిజెపి కార్యాలయానికి రావడం జరిగిందని అన్నారు. అతనికి దారి ఖర్చుల నిమిత్తం బిజెపి నాయకులు మనోహర్ యాదవ్, నాయిని సందీప్, బారు అరవింద్, సురేష్, బండారు మహేష్ తదితరులందరం తమిళనాడు వ్యక్తికి దారి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని అన్నారు.



## పసుపు బోర్డు ఏర్పాటుపై ప్రధానికి బిజెపి నాయకులు కృతజ్ఞతలు



**రామాయంపేట, జనవరి 15:** మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో పట్టణ బిజెపి అధ్యక్షులు అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అవినాష్ రెడ్డి మాట్లాడుతూ గత 2014 పార్లమెంట్ ఎన్నికల్లో ఆర్మూర్,నిజాంబాద్ పసుపు రైతులకు ప్రజలకు నన్ను గెలిపించండి.మీ చిరకాల కోరిక పసుపు బోర్డు ఏర్పాటు చేస్తానని మాట ఇచ్చి రైతులకు లిఖితపూర్వకంగా బాండ్ రాసి ఇచ్చిన ఎంపీ ధర్మపురి అరవింద్ పార్లమెంట్ లో తన నిజామాబాద్ ప్రజల కోరికలను తీర్చమని భారత ప్రధాని నరేంద్ర మోడీకి విన్నవించి వారి సహాయ సహకారాలతో పసుపు బోర్డును ఏర్పాటు చేయించుకుని ప్రజల మాట నిలబెటి పార్లమెంట్ ప్రజలకు సంక్రాంతి పండుగ కానుకగా రైతులకు పసుపు బోర్డు ఇచ్చి సంతోషాన్ని కలిగించిన వారి చిరకాల కోరిక తీర్చిన ఎంపీ అరవిందక్కు కృతజ్ఞతలు తెలిపారు.జాతీయస్థాయిలో ఏర్పాటు చేసే విధంగా నిజామాబాద్ బ్రాంచ్ ఆఫీసును జాతీయ పసుపు బోర్డు చైర్మన్ మొదటిసారిగా తెలంగాణ రైతు బిడ్డ ఆర్మూర్ నివాసి కార్యకర్త నుండి ఎదిగి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడిగా రెండుసార్లు పనిచేసిన గంగారెడ్డిని నియమించడం పట్ల వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ పల్లె గంగారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాని మోడీ కృతజ్ఞతలు తెలియజేస్తూ కేంద్ర మంత్రులు పీయూషు గోయలు, కిషన్ రెడ్డి, బండి సంజయ్కు కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ అధ్యక్షుడు అవినాష్ రెడ్డి ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చింతల శేఖర్,కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రమేష్, మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్,పోలీస్ దేవేందర్ జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు, వెలుముల సిద్ధరాములు బిజెపి రాష్ట్ర నాయకులు ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు వెలుముల రమేష్,ఓబీసీ టౌన్ ప్రెసిడెంట్ నాగరాజు,కనకరాజు,లక్ష్మణ్,కళ్యాణ్ రావు పాల్గొన్నారు.

# సంక్షేమ ఫలాలు అర్హులందరికీ అందాలి

- ఈనెల 26 నుంచి కొత్త పథకాలకు శ్రీకారం
- అధికారులు కార్యాచరణ వెంటనే ప్రారంభించాలి
- నిబద్ధతతో పనిచేసి లక్ష్యాలను నెరవేర్చాలి
- ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖ
- ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కలెక్టర్లతో గూగూల్ మీట్ సమావేశం







**మెదక్/ సంగారెడ్డి/ సిద్ధిపేట, జనవరి 15(సిరి న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 నుంచి ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా అందించాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ మంత్రి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి కొండ సురేఖ తెలిపారు. బుధవారం ఢిల్లీ నుంచి గూగుల్ మీట్ ద్వారా సన్నాహక సమావేశాన్ని నిర్వహించి ఉమ్మడి జిల్లాలోని కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమమే పరమావధిగా ఈ నెల 26 నుంచి అమలు చేయనున్న నూతన పథకాలను నిబద్ధతతో అమలు చేసి, ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని సూచించారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 26 జనవరి 2025 నాటికి 75 సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పథకాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేసేందుకు నిర్ణయించిందన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుకు సంబంధించిన పథకాల అమలు విధివిధానాలు, లబ్ధిదారుల ఎంపిక, క్షేత్రస్థాయిలో తీసుకుంటున్న చర్యలు తదితర అంశాల పై మంత్రి కలెక్టర్లతో చర్చించారు. రాజకీయ ప్రమేయం లేకుండా, మానవతా దృక్పథంతో పథకాల ప్రయోజనాలు పేద ప్రజలకు అందేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వ పరంగా సంపూర్ణ సహకారం అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

### భూ భారతి అమలుపై...

భూ భారతి పోర్టల్ లో నమోదైన పట్టాదారులు మాత్రమే రైతు భరోసా పథకం కింద అందించే ఆర్థిక సహాయానికి అర్హులని కలెక్టర్లకు వివరించారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు మాత్రమే రైతు భరోసా అందేలా కఠినంగా విధివిధానాలను అమలు చేయాలని నిర్దేశించారు. రియల్ భూములు, నాలా కన్వర్ట్ అయిన భూములు, లే ఔట్ భూములు, మైనింగ్ భూములు, గోదాములు, ఫంక్షన్ హాళ్ళు నిర్మించిన భూములు తదితర భూములకు ఈ పథకం వర్తించదని స్పష్టం చేశారు.

### ఇందిరమ్మ ఆత్మీయ భరోసాపై సమీక్ష..

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలుకు కుటుంబాన్ని యూనిట్ తీసుకుంటున్నట్లు మంత్రి కలెక్టర్లకు తెలిపారు. రియల్ భూములు, నాలా కన్వర్ట్ అయిన భూములు, లే ఔట్ భూములు, మైనింగ్ భూములు, గోదాములు, ఫంక్షన్ హాళ్ళు నిర్మించిన భూములు తదితర భూములకు ఈ పథకం వర్తించదని స్పష్టం చేశారు. జాబ్ కార్డుల వివరాలను మంత్రి సురేఖ ఆరా తీశారు.

### ఇందిరమ్మ ఇండ్ల పథకంపై...

ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో అత్యంత నిరుపేదలుగా గుర్తించిన వారికి మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇళ్ళ యాప్ ద్వారా గుర్తించిన వారిలో అత్యంత నిరుపేదలుగా గుర్తించిన వారికి మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలని సూచించారు. గ్రామ సభలు, మున్సిపాలిటీలు, కార్పోరేషన్లలోని వార్డుల్లో అర్హుల జాబితాల రూపకల్పన పై మంత్రి సురేఖ కలెక్టర్లను ఆరా తీశారు.

### కొత్త రేషన్ కార్డులపై...

ఒక వ్యక్తికి ఒకే చోట రేషన్ కార్డు వుండేలా చర్యలు తీసుకోవడంతో పాటు 'వన్ రేషన్ – వన్ స్టేట్' గా రేషన్ కార్డులు జారీ ప్రక్రియను చేపట్టాలని సూచించారు. గతంలో అమలు చేసిన మార్గదర్శకాల మేరకే రేషన్ కార్డుల జారీ ప్రక్రియను చేపట్టాలని మంత్రి అధికారులకు సూచించారు. నిరుపేద వర్గాలకు రేషన్ కార్డుల ద్వారా అందించే ప్రయోజనాలు వారి కుటుంబాలను నిలబెడతాయని ఈ విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. అర్హత వున్న ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు మంజూర కావాలని మంత్రి కలెక్టర్లకు సూచించారు. ఈ సందర్భంగా కొత్తగా అమలు చేసే పథకాలకు సంబంధించి ఎమ్మెల్యేలు హరీష్ రావు, సునీతా లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి తదితర ప్రజా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సురేఖ సమాధానమిచ్చారు. జనవరి 26 నుంచి నూతన పథకాల అమలులో ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా అత్యుత్తమ పనితీరును కనబర్చాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహించినట్లు తన దృష్టికి వస్తే కఠిన చర్యలకు వెనుకాడనని హెచ్చరించారు. ఈ సమావేశంలో మెదక్, సంగారెడ్డి, కలెక్టర్లు రాహుల్ రాజ్, క్రాంతి వల్లూరు, సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, మెంచు నగేశ్, చంద్రశేఖర్, మాధురి, ఉమ్మడి జిల్లా నోడల్ ఆఫీసర్ హరి చందన, ఉమ్మడి జిల్లాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల నిర్వాహనపై దిశా నిర్దేశం

- అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్





**సిద్దిపేట, జనవరి 15(సిరిన్యూస్)**
రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పై జిల్లా స్థాయి సన్నాహక సమావేశం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరం లో బుధవారం సంబంధిత అధికారులకు జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి ఆదేశాల మేరకు జిల్లాలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు జారి ఇందిరమ్మ ఇండ్ల అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు జిల్లా యంత్రాంగం ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారమే అందివ్వాలని సూచించారు. ముందుగా వీటికి క్షేత్రస్థాయిలో అవసరమైన బృందాల ఏర్పాటు ప్రక్రియ, ఏ రోజుకారోజు చేసే పని ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్ళాలని సూచించారు. ఎంపిక చేసిన సిబ్బంది గ్రామాల్లో, మున్సిపాలిటీలలో పిల్డ్ వెరిఫికేషన్ అత్యంత పారదర్శకంగా, వేగంగా నిర్వహించాలన్నారు.

పిల్డ్ వెరిఫికేషన్ పూర్తయిన తరువాత లబ్ధిదారుల ముసాయిదా జాబితను తయారు చెయ్యాలి. తర్వాత గ్రామాల్లో, మున్సిపాలిటీ లలో ప్రజాప్రతినిధులు, అధికారుల సమక్షంలో సభలు నిర్వహించి లబ్ధిదారుల జాబిత, ప్రభుత్వం చేపడుతున్న పథకాల గుర్తి చర్చించాలన్నారు. పూర్తి సమాచారాన్ని కంప్యూటరీకరణ చెయ్యాలని సూచించారు. అనంతరం జిల్లా మంత్రివర్యులు సమక్షంలో ఆయా జాబితాను ఆమోదించుకుని గణతంత్ర దినోత్సవం నాడు లబ్ధిదారులకు పత్రాలు పంపిణి ఉంటుందని తెలిపారు. ఈ మొత్తం ప్రక్రియ గ్రామ స్థాయిలో బృందాలకు పర్యవేక్షణ చెయ్యాల్సిందిగా ఎంపిడిఓ, తహసీల్దార్ లకు తెలిపారు. ఆయా మండలంలోని పుర్తి బాధ్యత మండల ప్రత్యేక అదికారులదే.

సిబ్బందికి గాని ఇతర అదికారులకు ఎక్కడ ఎలాంటి సందేహాలు ఎదురైన మీ పై అదికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. అందరు అధికారులు సమన్వయంతో అర్హులైన ఏ ఒక్క లబ్దిదారుని పేరు మిస్ కాకుండా పని చేయ్యాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డిఓలు సదానందం, చంద్రకళ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్యా, డిసిఎస్ఓ తనూజ, డిఏఓ రాధిక, హౌసింగ్ ప్రోగ్రామ్ ఆపిసర్ దామోదర్ రాం, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపీఓలు, తదితరులు పాల్గొన్నారు.

# గుంట భూమి ఉన్నా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలి



- గుంట భూమి ఉన్న రైతులను రైతు కూలీలుగా గుర్తించాలి
- ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ఎవరు చేస్తారు ?
- గ్రామసభలు ద్వారా లబ్దిదారులను ఎంపిక చేయాలి
- గత ప్రభుత్వ హయాంలో మంజూరై పూర్తికాని ఇళ్ళకు కూడా నిధులు ఇవ్వాలి
- జిల్లా ఇన్ చార్జి మంత్రికి వివరించిన హరీష్‌రావు
- గూగుల్ మీట్ సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్‌రావు

(ప్రత్యేక ప్రతినిధి - సిరిన్యూస్) రాష్ట్రంలో గుంట భూమి ఉన్న ప్రతి ఒక్క రైతు కూలీకి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రూ.12వేలు అందించాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు డిమాండ్ చేశారు. బుధవారం నాడు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా సమర్ధవంతంగా కార్యాచరణ అమలు చేయాలని రాష్ట్ర అటవీ, పర్యవరణ, దేవాదాయ శాఖ మంత్రి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖ జిల్లా కలెక్టర్లు, అధికారులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఢిల్లీ నుండి గూగుల్ మీట్ ద్వారా సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హరీష్‌రావు మాట్లాడుతూ...ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని కోతలు విధించకుండా అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో 50 లక్షల ఈజీఎస్ కార్డులు ఉంటే కోటి రెండు లక్షల మంది ఉపాధి హామీ కూలీలుగా పనిచేస్తున్నారని, వీరంతా కూలి పనికి వెళ్లే నిరుపేదలు. ఎస్సీ ఎస్టీ, బీసీ రైతుల ఎక్కువగా ఉంటారన్నారు. రాష్ట్రంలో కోటి 2 లక్షల మంది వ్యవసాయ కూలీలు ఈ కార్డుల ద్వారా ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్నారని, గుంట భూమి ఉన్న రైతులను ఉపాధి హామీ కూలీలుగా గుర్తించమని ప్రభుత్వం చెప్పడం దురదృష్టకరమని విమర్శించారు. ఉపాధి హామీ పథకంలో ఈ సంవత్సరం 20 రోజులు పని దినాలు ఉంటేనే కూలిగా గుర్తింపు అనే నిబంధన కూడా సరైనది కాదన్నారు. అనారోగ్య సమస్యలతోనూ ఇతర సమస్యలతోనూ పనికి వెళ్ళని కూలీలను ఉపాధి హామీ కూలీలుగా గుర్తించరని ప్రభుత్వం చెబుతుందని, ఈ నిర్ణయాన్ని కూడా ప్రభుత్వం మార్చి రైతు కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఐదు గుంటలు ఉన్న రైతుకు సంవత్సరానికి రైతు భరోసా కింద 1500 మాత్రమే వస్తాయని, ఐదు గుంటలు ఉన్న రైతుకు వ్యవసాయ కూలీ కింద 12వేలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద నష్టపోతారన్నారు. ముఖ్యంగా దళితులు, గిరిజనులు వాళ్ళ తాతకు ఎకరం భూమి ఉంటే పిల్లలు పంచుకుంటే అది ఐదు గుంటలు మాత్రమే వస్తుందన్నారు. 5 గుంటల్లో పంట పండింది లేదు, వారు బతికింది లేదని 5 గుంటలు ఉన్నందుకు 12 వేల రూపాయలు ఇవ్వం అని ప్రభుత్వం చెప్పడం శోచనీయమన్నారు. రైతు భరోసా కింద మీరు ఇస్తున్నది 1500 అయితే ఎగ్గొట్టేది 12 వేల రూపాయలని వివరించారు. రాష్ట్రంలో ఎకరం లోపు భూమి ఉన్న రైతులు 24,57,000 మంది ఉన్నారన్నారు. గుంట, రెండు గుంటలు ఉన్న రైతులు రైతు భరోసా తీసుకోవడం వల్ల రైతు కూలీలకు ఇచ్చే 12,000 నష్టపోతారు కాబట్టి ఇలాంటి రైతులకు రైతు భరోసా కాకుండా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్దిదారులుగా గుర్తించాలన్నారు. ఈజీఎస్ పథకంలో కూలీలు 60 సంవత్సరాల వయసు దాటితే కార్డు కోల్పోతారని, ఈ పథకంలో ఈజీఎస్ నిబంధన విధించకుండా అమలు చేయాలన్నారు.

### ఇందిరమ్మ ఇళ్ల విధివిధానాలు ప్రకటించాలి...

నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరు చేసినట్టు ప్రభుత్వం చెప్పిందని, కానీ లబ్ధిదారుల ఎంపిక విధివిధానాలు విడుదల చేయలేదని వెంటనే విధానాలు ప్రకటించాలని హరీష్‌రావు డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లాలో ఇప్పటికే 68 వేల దరఖాస్తులు వచ్చాయని, ఇంటింటి సర్వేలో మిగిలిన ఇళ్లను జిల్లా ఇంచార్జ మంత్రి ఫైనల్ చేస్తారని పత్రికల్లో వార్తలు వచ్చినట్లు చెప్పారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామ సభలు పెట్టి అసలైన లబ్ధిదారులను ఎంపిక చేసేదన్నారు. అసలైన లబ్ధిదారులకు న్యాయం జరగాలంటే గ్రామసభలు పెట్టి లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇల్లు మంజూరైన వారు కొంత నిర్మించుకొని ఉన్నారు. ఇలాంటి ఇళ్లను పూర్తి చేసుకోడానికి ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని కోరారు. వెంటనే నిధులు విడుదల చేయాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయాలని హరీష్‌రావు మంత్రిని కోరారు.

# క్యాంపు కార్యాలయంలో ఘనంగా సంక్రాంతి

- పాల్గొన్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**సంగారెడ్డి టౌన్, జనవరి 15(సిరి న్యూస్)** సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంక్రాంతి పండుగ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఉత్సాహంగా పతంగులు ఎగరవేశారు. సంగారెడ్డి జిల్లా నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. రైతుల పక్షపాతి అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, రైతులను అన్ని విధాలుగా మోసం చేస్తోందని అన్నారు. రైతులకు మంచి చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధిని ప్రసాదించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ సిడిసి ఛైర్మన్ విజేందర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి నర్సింలు, జీవి శ్రీనివాస్, విఠల్, శ్రవణ్ రెడ్డి, వాజిత్, అజీమ్, చింటు పాల్గొన్నారు.



# సంక్రాంతి సంబరాల్లో అలరించిన జగ్గారెడ్డి

**సంగారెడ్డి టౌన్, జనవరి 15(సిరి న్యూస్)** సంక్రాంతి సంబరాల్లో భాగంగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాశ్ రెడ్డి సంగారెడ్డిలోని రామ మందిరం దగ్గర పార్టీ కార్యకర్తలతో ఆటపాటల మధ్యన సంబురాలు నిర్వహించారు. పతంగులు ఎగురవేస్తూ అందరిలో జోష్ నింపారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ అప్పట్లో చాలా పతంగులు ఎగురవేసే వాళ్ళమని ఆ జోష్ ఇంకా తగ్గలేదని బాధ్యతలు పెరిగినందున సమయం ,, కేటాయించలేకపోతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్లోకి వచ్చినటువంటి కొత్త రకం మాంజాల గురించి చైనా మాంజా వాడవద్దని అలాగే రోడ్లపైకి వెళ్లి పతంగులు ఎగుర వేయవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూన సంతోష్, శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.